**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.10-09-2020న**
**గురువారం సాయంత్రం గం.05-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/71- విజయవాడ నగరపాలక సంస్థ కేదారేశ్వరపేట నందు గల మ్యాంగో మార్కెట్ దగ్గర కళ్యాణమండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావుకు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.01-02-2016 నుండి ది.31-01-2019 వరకు ఒక సంవత్సరమునకు లీజు అద్దె రూ.7,12,853/-లు మరియు GST (18% ) రూ.1,28,314/-లు కలిపి మొత్తము రూ.8,41,167/-లు చెల్లించు షరతుపై లీజుకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.04/442, ది.19-03-2016ను చదవడమైనది.

తదుపరి, సదరు కళ్యాణమండపము యొక్క లీజు మరియొక 3 సంవత్సరముల కాలము అనగా ది.01-02-2019 నుండి ది.31-01-2022 వరకు 33 1/3 % అద్దె పెంపుపై అనగా ది.31-01-2019 నాటి సంవత్సరము లీజు అద్దె రూ.7,12,853/-లపై 33 1/3 % అద్దె పెంపు రూ.2,37,594/-లు కలిపి రూ.9,50,447/-లు మరియు అమలులో గల GSTతో పాటు కలిపి చెల్లించు షరతుపై లీజును పొడిగించు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-443/2003 – E.No.38924)

2/72- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 37వ డివిజన్ నందు గల సంపర తాతబ్బాయి కళ్యాణమండపమును శ్రీ ఆర్.వి.నాగకుమార్ కు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.13-06-2003 నుండి 12-06-2006 వరకు ఒక సంవత్సరమునకు లీజుకుగాను రూ.66,000/-లు మరియు అమలులో వున్న సర్వీస్ టాక్స్ లతో చెల్లించు షరతుపై మొదటిసారిగా లీజుకు కేటాయించడమైనది. తదుపరి ప్రతి 3 సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుతో ది.12-06-2015 వరకు రెన్యువల్ చేయుచూ లీజును కొనసాగించడమైనది.

తదుపరి సదరు కళ్యాణమండపము యొక్క లీజు మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా లీజుదారుడు కోరగా, లీజు ముగిసినందున స్వాధీనపరచవలసినదిగా జారీ చేసిన నోటీసుపై, లీజుదారుడు గౌరవ హైకోర్టు నందు W.P.No.24582/2015, ది.05-08-2015న దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు WPMP No.31915/2015, ది.06-08-2015న గల మధ్యంతర ఉత్తర్వుల ననుసరించి ది.13-06-2015 నుండి 12-06-2018 వరకు లీజును పొడిగిస్తూ తీర్మానించిన స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.63, ది.29-04-2017ను చదవడమైనది.

సదరు లీజుదారుడు లీజును మరియొక 3 సంవత్సరముల కాలము అనగా ది.13-06-2018 నుండి 12-06-2021 వరకు పొడిగించవలసినదిగా కోరగా, లీజు ముగిసినందున స్వాధీనపరచవలసినదిగా జారీ చేసిన నోటీసుపై మరలా గౌరవ హైకోర్టు నందు W.P.No.1357/2019ను దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు ది.18-02-2019న IA No.1/2019 in W.P.No.1357/2019 నందు ది.13-06-2018 నుండి 12-02-2019 వరకు గల లీజు అద్దెను ది.31-03-2019 లోపు చెల్లించవలసినదిగాను మరియు ది.13-02-2019 నుండి ప్రతినెల 25వ తేదిలోపు లీజు అద్దెను చెల్లించవలసినదిగా ఆదేశించుచూ మరియు ది.01-04-2019 వరకు Status quo ఉత్తర్వులు యిచ్చియున్నారు.

లీజుదారుడు శ్రీ ఆర్.వి.నాగకుమార్ ది.13-06-2018 నుండి 12-02-2019 వరకు లీజు అద్దెలను మార్చి-2020 వరకు (13-02-2020 నుండి 12-03-2020) వరకు చెల్లించియున్నారు. ఆ తదుపరి లాక్ డౌన్ కారణముగా ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము మార్చి నెల నుండి కళ్యాణమండపమును మూసివేయుట జరిగినందున అద్దె చెల్లింపు జరిగియుండలేదు.

కావున, సదరు కళ్యాణమండపము యొక్క లీజుదారుడైన శ్రీ ఆర్.వి.నాగకుమార్ కు ది.13-06-2018 నుండి ది.12-06-2021 వరకు 33 1/3% అద్దె పెంపు పై అనగా ది.12-06-2018 నాటి సంవత్సర లీజు అద్దె రూ.2,08,580/-లపై 33 1/3% పెంపుతో రూ.69,520/-లతో కలిపి రూ.2,78,100/-లు మరియు అమలులో గల GSTతో పాటు చెల్లించు షరతుపై లీజును పొడిగించు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-122927/2012)

3/73- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 36వ డివిజన్ నందు గాంధీనగర్ లో గల కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావుకు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.14-07-2008 నుండి ది.13-07-2011 వరకు ఒక సంవత్సరమునకు లీజు అద్దె రూ.7,03,000/-లు మరియు సర్వీస్ టాక్స్ తో కలిపి చెల్లించు షరతుపై లీజుకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.116, ది.26-06-2008ను చదవడమైనది.

తదుపరి, సదరు కళ్యాణ మండపము యొక్క లీజు మరియొక మూడు సంవత్సరముల కాలము పొడిగించవలసినదిగా లీజుదారుడు కోరిన విషయమై స్థాయీ సంఘం వారు వారి తీర్మానము నెం.484, ది.08-09-2011 నందు బహిరంగ వేలము ద్వారా సదరు కళ్యాణ మండపమును మరలా కేటాయించవలసినదిగా తీర్మానించగా, సదరు విషయమై లీజుదారుడు గౌరవ హైకోర్టు నందు W.P.No.26286/2011 దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు ది.20-09-2011న గల మధ్యంతర ఉత్తర్వుల నందు సదరు కళ్యాణమండపము మరలా లీజు ద్వారా కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకొనరాదనియూ, లీజుదారుడు 33 1/3% పెంపుతో అద్దెను చెల్లించవలయునని ఆదేశించినారు. మరియు ది.18-10-2011న గల ఉత్తర్వుల నందు సదరు మధ్యంతర ఉత్తర్వులు తదుపరి ఉత్తర్వులు జారీ చేయు వరకు కొనసాగిస్తూ ఉత్తర్వులు యిచ్చియున్నారు.

సదరు ఉత్తర్వుల ననుసరించి ది.14-07-2011 నుండి ది.13-07-2014 వరకు లీజు అద్దె 33 1/3% పెంచి రూ.9,46,500/-లకు అద్దె నిర్ణయించి శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి లీజును మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగిస్తూ తీర్మానించిన స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.5/1555, ది.23-01-2014ను చదవడమైనది.

గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుచున్నందున సదరు లీజును ది.14-07-2014 నుండి ది.13-07-2015 వరకు ఒక సంవత్సర కాలమునకు అద్దెను 11.11% మేరకు పెంపుదల చేస్తూ మొత్తము రూ.10,51,656/-లు అద్దెగా నిర్ణయిస్తూ తీర్మానించిన స్థాయీ సంఘం వారి తీర్మానము నెం:1777, ది.30-06-2014ను చదవడమైనది.

సదరు లీజును మరియొక 3 సంవత్సరముల కాలము పొడిగించుటకు ఉత్తర్వులు జారీ చేయగోరుచూ గౌరవ హైకోర్టును ఆశ్రయించగా వారు W.P.No.33800/2014లోని W.P.M.P.No.42288/2014 నందు మరియొక మూడు సంవత్సరముల పాటు లీజును పొడిగించుటకు 8 వారములలో తగు చర్యలు గైకొనవలసినదిగా ది.30-07-2014న గల ఉత్తర్వుల

నందు ఆదేశించినారు. సదరు ఉత్తర్వుల ననుసరించి సదరు లీజుదారుని లీజును మరియొక మూడు సంవత్సరములు అనగా ది.14-07-2014 నుండి ది.13-07-2017 వరకు అద్దె 33 1/3% పెంపుదల చేస్తూ రూ.12,61,968/-లకు అద్దె నిర్ణయిస్తూ లీజు పొడిగించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.5, ది.04-04-2015ను చదవడమైనది.

సదరు లీజుదారుడు మరియొక 3 సంవత్సర కాలమునకు అనగా ది.14-07-2017 నుండి ది.13-07-2020 వరకు లీజు పొడిగించవలసినదిగా కోరగా, లీజు ముగిసినందున స్వాధీన పరచవలసినదిగా జారీ చేసిన నోటిసుపై మరలా గౌరవ హైకోర్టు నందు W.P.No.24887/2017ను దాఖలు చేయగా, ది.28-07-2017న గల ఉత్తర్వుల నందు యధాస్థితిలో కొనసాగు విధముగా ఉత్తర్వులు జారీ చేసినారు.

అందుపై, కందుకూరి కళ్యాణమండపము యొక్క లీజును మరియొక మూడు సంవత్సరముల కాలము అనగా ది.14-07-2017 నుండి ది.13-07-2020 వరకు 33 1/3% అద్దె పెంపుపై అనగా ది.13-07-2017 నాటి సంవత్సర లీజు అద్దె రూ.12,61,968/-లపై 33 1/3% పెంపు రూ.4,20,614/-లతో కలిపి రూ.16,80,058/-లు మరియు అమలులో గల GSTతో పాటు చెల్లించు షరతుపై లీజును పొడిగించు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-22184/2002 – E.No.160571)

4/74- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కృష్ణలంక, చలసానినగర్ లోని O.D.A కమ్యూనిటీ హాలును శ్రీ యం.శ్రీనివాసరావుకు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.16-06-2003 నుండి 15-06-2006 వరకు ఒక సంవత్సరమునకు లీజు అద్దె రూ.65,000/-లు మరియు సర్వీస్ టాక్స్ తో కలిపి చెల్లించు షరతుపై లీజుకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయి సంఘము తీర్మానము నెం.91, ది.16-06-2003ను చదవడమైనది. అప్పటి నుండి ప్రతి 3 సంవత్సరములకు ఒకసారి లీజు అద్దెపై 33 1/3% పెంపుతో, ది.27-12-2015 వరకు లీజును రెన్యువల్ చేయుచూ లీజు కొనసాగించుట జరుగుచున్నది.

తదుపరి సదరు కమ్యూనిటీ హాలు యొక్క లీజు మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.28-12-2018 నుండి 27-12-2021 వరకు పొడిగించవలసినదిగా లీజుదారుడు కోరగా, లీజు ముగిసినందున స్వాధీనపరచవలసినదిగా జారీ చేసిన నోటీసుపై, మరలా లీజుదారుడు గౌరవ హైకోర్టు నందు W.P.No.46589/2018, W.P.No.44266/2018, W.P.No.1226/2019 దాఖలు చేసియున్నారు. యిందు W.P.No.1226/2019 మినహా మిగిలిన కేసులు ముగిసినవి.

గౌరవ హైకోర్టు వారు ది.06-02-2019న IA No.1/2019 in W.P.No.1226/2019 నందు ది.06-03-2019 వరకు Interim Suspension ఉత్తర్వులు జారీ చేయుచూ, అద్దెపై 33 1/3% పెంచి చెల్లించవలసినదిగా మధ్యంతర ఉత్తర్వులు యిచ్చియున్నారు.

కావున, O.D.A కమ్యూనిటీ హాలు లీజును ది.28-12-2018 నుండి ది.27-12-2021 వరకు లీజు అద్దె రూ.2,05,413లుపై 33 1/3% పెంచి లీజు అద్దె రూ.68,464లు కలిపి రూ.2,73,877లు మరియు దానిపై GST (18%) రూ.49,298లు కలిపి మొత్తము రూ.3,23,175లు చెల్లించు షరతుపై 3 సంవత్సరముల కాలమునకు శ్రీ యం.శ్రీనివాసరావుకు లీజు కొనసాగించు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-1231/2003)

5/75- విజయవాడ నగరపాలకసంస్థ సర్కిల్-II పరిధిలో 31వ డివిజన్ ముత్యాలంపాడు నందు గవర్నమెంట్ ప్రెస్ దగ్గర బ్రిడ్జ్ నకు మరియు బుడమేరు కాలువ మీద వున్న పాత బ్రిడ్జ్ నకు పాడైపోయిన సైడ్ రైలింగ్ స్థానంలో క్రొత్త సైడ్ రైలింగ్ మరియు ఫుట్ పాత్ కు టైల్స్ ఏర్పాటు చేయుటకు అధికారులు ఆయా ప్రాంతముల యందు పర్యటించి ఈ క్రింది సూచించబడిన పనికి అంచనాలను రూపొందించియున్నారు.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of side railings to Govt. Press bridge and Budameru Canal old bridge in Circle-II area. | 33.00 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc.No.E11-113491/2020)

6/76- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నందు గల 58వ డివిజన్ జ్యుడీషియల్ ఎంప్లాయిస్ రోడ్ నందు నివసించుచున్న శ్రీమతి జి. చంద్రమౌళేశ్వరీ, సినియర్ సివిల్ జడ్జి మరియు ఇతర జడ్జిలు నివసిస్తున్న అపార్ట్మెంట్ నకు మట్టి రోడ్డు ఉన్నది. సదరు రోడ్డు ఈ మధ్య అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్లు వేయుట వలన మరియు వర్షము వలన రోడ్డు పాడై, పాదచారులు మరియు వాహనదారులు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నందున ఈ సమస్యను పరిశీలించి, సత్వరమే తారు రోడ్డులు వేసి పాదచారులు మరియు వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా చూడవలసినదిగా కోరియున్నారు. వీరి దరఖాస్తును పరిశీలించి కమీషనర్ గారు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున అధికారులు ఆయా ప్రాంతముల యందు పర్యటించి తారు రోడ్లు వేయుటకు అంచనాలను రూపొందించి యున్నారు.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT with hot mix process Judicial Employees road and connecting bit to Siddhardha Nagar main road in 58th division. | 38.79 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc.No.E11-113107/2020)

7/77- విజయవాడ సెంట్రల్ MLA గౌ. శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నందు గల 64వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీ ప్రాంతము నందు పర్యటన సందర్భముగా సదరు ప్రాంతము నందలి రోడ్లు అన్నియూ రబ్బీష్ రోడ్లు అయినందున వర్షములు వలన పూర్తిగా పాడైనందున పాదచారులు మరియు వాహనదారులు సదరు రోడ్డు నందు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నందున ఈ సమస్యను పరిశీలించి సత్వరమే తారు రోడ్లు వేసి పాదచారులు మరియు వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా చూడవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారులు ఆయా ప్రాంతముల యందు పర్యటించి ఈ క్రింది సూచించబడిన పనికి అంచనాలను రూపొందించి యున్నారు.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT with hot mix process to Journalist colony main road and internal in 64th division. | 39.75 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-112035/2020)

8/78- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు పనిచేయుచున్న సెక్యూరిటీ గార్డ్ లు 6 మంది సిబ్బంది యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది: 31.08.2020 నాటికి ముగియనున్నది. సదరు సెక్యూరిటీ గార్డ్ లు నిరంతరము వెహికల్ డిపో ప్రాంగణానికి భద్రతా సేవలను అందించడం జరుగుతున్నది. 3 షిఫ్టులలో ఇద్దరు సిబ్బందితో, కావున సదరు 6 మంది సిబ్బందిని మరొక్క 7నెలలు అనగా ది: 01.09.2020 నుండి 31.03.2021 వరకు వారి యొక్క సేవలను వినియోగించుకొనుటకుగాను నెలకు కనీస వేతనము రూ.12,000/- వేతనము చెల్లించు పద్ధతిపై అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమసంఖ్య | సిబ్బంది | 01-09-2020 నుండి31-03-2021 వరకు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | సెక్యూరిటీ గార్డ్ లు 6 మంది | VMC వెహికల్ డిపో ప్రాంగణంలో భద్రతా సేవలను అందించడం కొరకు సెక్యూరిటీగార్డ్లు (యూనిఫాంతో) @ 3 షిఫ్టులు. ప్రాంగణంలో ఉంచిన వాహనాలకు భద్రతా ఏజెన్సీ మొత్తం బాధ్యత వహిస్తుంది, సందర్శకుల కదలికతో పాటు మరియు డిపార్ట్మెంట్ అధికారుల సూచనల మేరకు మరియు అవసరమైనప్పుడు వాహన కదలికల రిజిస్టర్ నిర్వహించాలి (6మంది X 7నెలలు = 42 పని నెలలు) | 12,000/- | 5,04,000.00 |
| | | | | 5,04,000.00 |
| | | | Add ఇయస్ఐ @ 3.25 % | 16,380.00 |
| | | | Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | 65,520.00 |
| | | | కాంట్రాక్టు కమిషన్ @ 5% | 25,200.00 |
| | | | మొత్తము | 6,11,100.00 |

కావున పైన పేర్కొనబడిన సెక్యూరిటీ గార్డ్ లు 6 మంది సిబ్బందిని 7 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, నెలకు కనీస వేతనము రూ.12,000/- చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం రూ.6,11,100/- మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.
(ఆర్ .సి. వి1 -114157/2020)

9/79- Read the Standing Committee Resolution No.891, dt.24-04-2012 in which the lease of 8 No. of Shops i.e. Shop Nos. GF-9,12, FF-1,2,3,5,8 & 21 in Sri Krishna Devaraya Shopping Complex was renewed for a period of 3 years from 2011-12 to 2014 on enhancement of the rent @ 40.29 per Sq. ft. as per prevailing market value.

Aggrieved by the rent enhancement, the lessees of 8 shops have filed Writ Petitions in the Hon'ble High Court and the Court granted interim orders in W.P.Nos.15811/2012, 16305/2012, 15816/2012, 15806/2012, 15813/2012, 22997/2012, 15832/2012, Dt.07-06-2012 directing the lessees to pay 50% of enhanced rent approximately and the lessees are paying rent accordingly.

Also read the Standing Committee Resolution No.1165, dt. 8-2-2013 in which the lease of another 6 No. of shops in the same complex i.e. Shop Nos. FF-3,4,13,SF-1,10,17 was renewed for a period of 3 years from 2011-12 to 2014 enhancing the rent as per prevailing rents. The lessees submitted representation

on 10-06-2013 requesting for reduction of rent. But, they did not approach the court.

Hence, a meeting was conducted on 08-05-2013 by the then Commissioner with the 14 lessees of said complex whose shop rents were enhanced and the lessees agreed for enhancement of rent @ 35% on the rent existing during 2011-12 and accordingly, an endorsement was issued to the 14 lessees vide this office Endorsement Rc.N3-137227/2013, Dt.10-11-2014 and they have also submitted Notarized Undertakings during the year 2014 agreeing for 35% rent enhancement. As decided in the subsequent meeting, they have submitted Revised Notarized Undertakings during the year 2015 agreeing for 33 1/3% rent enhancement and withdrawal of the Court cases filed by them. Accordingly, on filing the withdrawal petitions, the Hon'ble High Court dismissed the W.P.Nos.15811/2012, 16305/2012, 15816/2012, 15806/2012, 15813/2012, 22997/2012, 15832/2012 on 20-12-2017.

On receipt of judgments in the above said Writ Petitions, the rent in respect of 14 shops as mentioned above was not revised and subsequent renewals on completion of every 3 years was not made.

Read the Office proposal for approval for revising the rent enhancement for the periods mentioned in column No.4 to that of the rent mentioned in column No.7 and for renewing the lease of the above 14 lessees of Sri Krishna Devaraya Complex in 3 subsequent spells duly enhancing the rent @ 33 1/3% as mentioned below in the table in Column Nos. 8,10 & 12 on par with the other shops and as assured by the then Commissioner on 21-11-2015 as per the clarification issued by the Commissioner & Director of Municipal Administration, A.P. in Lr. Roc.No.1148/2015/11, Dt.11-02-2015.

| Shop No. | Name of the lessee | Rent before enhancement Rs. | Lease renewal period | Rent enhanced on prevailing rental value Rs. | Rent being paid as per High Court orders Rs. | Rent proposed for enhancement @ 33 1/3% | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. | Next renewal period | Rent proposed for enhancement @ 33 1/3% Rs. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** | **10** | **11** | **12** | **13** |
| GF9 | G.V. Raghavendra Rao | 1920 | 01-05-2011 to 30-04-2014 | 4448 | 3000 | 2560 | 01-05-2014 to 30-04-2017 | 3413 | 01-05-2017 to 30-04-2020 | 4551 | 01-05-2020 to 30-04-2023 | 6068 |
| GF12 | Jawar Hussain | 1868 | 22-4-2011 to 21-04-2014 | 4448 | 3000 | 2491 | 22-4-2014 to 21-04-2017 | 3321 | 22-4-2017 to 21-04-2020 | 4428 | 22-4-2020 to 21-04-2024 | 5903 |
| FF1 | Mohammad Yousuf | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2014 to 31-12-2016 | 2720 | 01-01-2017 to 31-12-2019 | 3626 | 01-01-2020 to 31-12-2022 | 4835 |
| FF2 | Mohammad Yousuf | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2014 to 31-12-2016 | 2720 | 01-01-2017 to 31-12-2019 | 3626 | 01-01-2020 to 31-12-2022 | 4835 |
| FF8 | P. Babu Rao | 580 | 01-01-2012 to 31-12-2014 | 2350 | 1500 | 773 | 01-01-2014 to 31-12-2016 | 1031 | 01-01-2017 to 31-12-2019 | 1375 | 01-01-2020 to 31-12-2022 | 1833 |
| FF5 | B. Venkata Rao | 1530 | 01-01-2012 to 31-12-2014 | 6160 | 3000 | 2040 | 01-01-2014 to 31-12-2016 | 2720 | 01-01-2017 to 31-12-2019 | 3626 | 01-01-2020 to 31-12-2022 | 4835 |
| FF21 | Y.V.Kishore Babu | 1160 | 01-05-2011 to 30-04-2014 | 4659 | 2500 | 1547 | 01-05-2014 to 30-04-2017 | 2062 | 01-05-2017 to 30-04-2020 | 2749 | 01-05-2020 to 30-04-2023 | 3666 |
| SF18 | B. Narayana Raju | 1150 | 01-01-2012 to 31-12-2014 | 4659 | 3000 | 1533 | 01-01-2014 to 31-12-2016 | 2044 | 01-01-2017 to 31-12-2019 | 2726 | 01-01-2020 to 31-12-2022 | 3634 |
| SF18 | K.Suman | 1150 | 17-8-2012 to 16-08-2015 | 6160 | -- | 1533 | 17-8-2015 to 16-08-2018 | 2044 | 17-8-2018 to 16-08-2021 | 2726 | 17-8-2021 to 16-08-2024 | 3634 |
| FF3 | Md.Yusuf | 1530 | 17-08-2012 to 16-08-2015 | 6160 | -- | 2040 | 17-8-2015 to 16-08-2018 | 2720 | 17-8-2018 to 16-08-2021 | 3626 | 17-8-2021 to 16-08-2024 | 4835 |
| FF4 | Ch.Sridhar | 1530 | 17-8-2012 to 16-08-2015 | 6160 | -- | 2040 | 17-8-2015 to 16-08-2018 | 2720 | 17-8-2018 to 16-08-2021 | 3626 | 17-8-2021 to 16-08-2024 | 4835 |
| SF10 | VVD Srimannarayana | 1150 | 17-8-2012 to 16-08-2015 | 4699 | -- | 1533 | 17-8-2015 to 16-08-2018 | 2044 | 17-8-2018 to 16-08-2021 | 2726 | 17-8-2021 to 16-08-2024 | 3634 |
| FF13 | S.Siva Reddy | 1499 | 01-01-2013 to 31-12-2015 | 6160 | -- | 1999 | 01-01-2016 to 31-12-2018 | 2665 | 01-01-2019 to 31-12-2021 | 3553 | 01-01-2022 to 31-12-2024 | 4737 |
| SF17 | S.V.Subba Reddy | 1150 | 19-11-2012 to 18-11-2015 | 4660 | -- | 1533 | 19-11-2015 to 18-11-2018 | 2044 | 19-11-2018 to 18-11-2021 | 2726 | 19-11-2021 to 18-11-2024 | 3634 |

(Rc.N3-137227/2013 – E.No.854532)

10/80- దేవినగర్ లో గల డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ నుండి మధురానగర్ పై వంతెన వరకు గల ఏలూరు కాలువ కట్ట మీద గల ఆక్రమణలను తీసి వేసి వారికి అజిత్ సింగ్ నగర్ నందు గల JnNURM జి+3 భవనములను కేటాయించుట జరిగినది. తదుపరి ఇక మీదట ఇచ్చట ఎటువంటి ఆక్రమణలు జరగకుండా మరియు భవిష్యత్తులో కాలువ కట్టను సుందరీకరణ చేయుటకు కాలువ కట్ట వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేయు పనికి ఎదురుగా చూపబడిన ప్రకారము అంచనాలు తయారు చేసి స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Providing Protection Fencing with MS Angular, Flats and GI Chain Link Mesh for along Devi Nagar Canal Bund in Circle II Area. | 31.75 |

కావున, పైన తెలిపిన పనిని చేయుటకు గల అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి వినియోగించుటకు ప్రతిపాదనలు మరియు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము ముందు ఉంచడమైనది.

(Rc.EE-PD3-113559/2020)

11/81- స్థాయి సంఘము వారి తీర్మానము నెం.5, తేది.08-08-2019 ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఈ క్రింది ఆస్తులను పరిరక్షించుట కొరకు 24 మంది సెక్యూరిటీ సిబ్బందిని ఒక సంవత్సరము పాటు అనగా ది.01-08-2019 నుండి 31-07-2020 వరకు టెండర్లు పిలిచి మెస్సర్స్ జి.యస్.యస్. గూర్ఖాస్ సెక్యూరిటీ సర్వీసెస్ విజయవాడ వారికి అప్పగించడమైనది. వారిని నెలకు రూ.12,000/- వేతనము చెల్లించు పద్ధతిపై సదరు కాంట్రాక్టు అప్పగించడమైనది.

కార్పోరేషన్ ఆస్తులు పరిరక్షించు గూర్ఖాల వివరములు :

| వరుస నెం. | ప్రదేశము | గూర్ఖాల నెంబర్లు |
|---|---|---|
| 1 | కమీషనర్ గారి బంగ్లా | 3 |
| 2 | మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సింగ్ నగర్ | 3 |
| 3 | ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం, యం.జి.రోడ్డు | 4 |
| 4 | చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట | 2 |
| 5 | రామరాజ్య నగర్ మున్సిపల్ మెటర్నిటీ సెంటర్, వన్ టౌన్ | 1 |
| 6 | కొడాలి పున్నయ్య మున్సిపల్ మెటర్నిటీ సెంటర్, కృష్ణలంక | 2 |
| 7 | రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ | 2 |
| 8 | గురునానక్ స్విమ్మింగ్ పూల్, పటమట | 2 |
| 9 | కొత్తపేట మున్సిపల్ మెటర్నిటీ హోమ్ | 3 |
| 10 | సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్, గాంధీనగర్ | 2 |
| మొత్తము | | 24 మంది |

12,000 x 24 x 2 = 5,76,000

ESI + EPF 93,600

-----------------

6,69,600

-----------------

సదరు కాంట్రాక్టు కాలపరిమితి ది.31-07-2020తో ముగిసినది. కావున కార్పోరేషన్ ఆస్తులను పరిరక్షించుట కొరకు 24 మంది గూర్ఖాలను మరియొక్క సంవత్సరము పాటు ఇ-ప్రోక్యూర్

మెంటు ద్వారా టెండర్లు పిలిచి తక్కువ టెండరుదారునికి కేటాయించుటకు గాను అందులకు ఈ దిగువన పేర్కొనబడిన వ్యయం సుమారుగా అగును.

| | | |
|---|---|---|
| అ) | 24 మంది గుర్ఖాల వేతనము 12 నెలలకు<br>( రూ.12,000 x 24 మంది x 12 నెలలు ) | రూ. 34,56,000-00 |
| ఆ) | ఇ యస్.ఐ @ 3.25% యజమాని వాటా | రూ. 1,12,320-00 |
| ఇ) | ఇ.పి.ఎఫ్ @ 13 % యజమాని వాటా | రూ. 4,49,280-00 |
| ఈ) | కాంట్రాక్టు యొక్క లాభము 5% | రూ. 1,72,800-00 |
| | మొత్తము | రూ. 41,90,400-00 లు |

కావున, సదరు 24 మంది గూర్ఖాలను ఒక సంవత్సరము పాటు టెండర్లు పిలిచి కేటాయించుటకు అగు వ్యయం రూ.41,90,400/-లు మరియు టెండర్లు పిలిచిన కాంట్రాక్టరునకు అప్పగించుటకు కొంత వ్యవధి అవసరం కనుక ఆగష్టు-2020 మరియు సెప్టెంబర్-2020 రెండు నెలలు పాటు గూర్ఖాల యొక్క వేతనములు సకాలములో చెల్లించుటకు పాత కాంట్రాక్టర్ అయిన మెస్సర్స్ జి.యస్.యస్. గూర్ఖాల సెక్యూరిటీ ద్వారానే పాత నియమ నిబంధనల ప్రకారమే వేతనములు చెల్లించుటకు మరియు అందులకు అగు వ్యయం రూ.6,69,600/-లు కూడా మంజూరు చేయవలసిబదిగా స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీస్ సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్15-114003/2020)

12/82- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -2 పరిధిలో C.V.R స్కూల్ ప్రాంగణంలో ఉన్న బయోలాజికల్ కెమికల్ సాల్వెంట్ షెడ్డు ఉన్నది, స్కూల్ అభివృద్ధి పనులు చేపట్టిన కారణంగా షెడ్డును అక్కడి నుంచి తొలగించి వేరే చోట నిర్మిచవలసినదిగా ఆదేశించినారు. అందులో భాగంగా రాణిగారితోట లోని మీ సేవ వెనుక భాగమున ఉన్న మునిసిపల్ ఖాళీ స్థలంలో కొత్త షెడ్డును నిర్మించుటకు ప్రతిపాదనలను తయారుచేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున సదరు ఆదేశములను అనుసరించి 25.20m x 7m ల కొలతలు గల స్థలంలో కొత్త షెడ్డుకు అంచనాలను తయారుచే యుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 18 | Construction of GI color coated sheet shed as Godown for Chemical solvents at Ranigarithota beside sachivalayam in 18th division. | 35.66 |
| | | Total | **35.66** |

పైన తెలుపబడిన అంచనాలను కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3-115478/2020)

13/83- ఎండోమెంట్ మినిస్టర్ గారి డి.ఓ. లెటర్ నెం.402/ఎం(ఎండోమెంట్)/సి.ఓ/2020, తేది.17.06.2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ క్రొత్త 45వ డివిజన్ బృందావనం కాలని బాలన్స్ క్రాస్ రోడ్డు (కటేళ వెనుక) రోడ్డు మరియు డ్రెయిన్ వెయ్యవలసినదిగా అదేశించటమైనది. మరియు ఉన్నతాధికారుల అదేశముల మేరకు ఆ ప్రాంతమును సందర్శించినపుడు అక్కడ డ్రెయిన్ లేకపోవటము మరియు రోడ్డు సరిగ్గా లేకపోవటవలన అక్కడ డ్రెయిన్ మరియు రోడ్డు వెయ్యవలసిన ఆవశ్యకత వున్నది.

ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు “విజయవాడ నగరపాలక సంస్థ క్రొత్త 45వ డివిజన్ బృందావనం కాలని బాలన్స్ క్రాస్ రోడ్డు (కటేళ వెనుక) రోడ్డు మరియు డ్రెయిన్ కట్టుటకు” గాను అంచనా మొత్తము రూ.28.79 లక్షలు 2019-20 SSR ప్రకారము తయారు చేయటమైనది.

సదరు పనికి సంబధించిన అంచనాలు రూ.28.79 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ6-114876/2020)

14/84- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నందు గల 28వ మరియు 31వ డివిజన్ల నందు గల భగత్ సింగ్ రోడ్ నందు నిత్యము విపరీతమైన వాహన రాకపోకలు ఉండి రద్దీగా ఉండును. అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ నకు చేరు ముఖ్యమైన రహదారులలో ఈ భగత్ సింగ్ రోడ్డు ప్రధానమైన రహదారి. సదరు రోడ్డు నందు అల్లూరి సీతారామరాజు రోడ్డు నుండి గవర్నమెంట్ ప్రెస్ వరకు పంపింగ్ మైన్ వేసినందున రోడ్డు పాడైపోయి ఎక్కువగా గుంటలు పడి ట్రాఫిక్ నకు అంతరాయము కలుగుచున్నది మరియు కొన్ని చోట్ల ప్రమాదములు కూడ జరుగుచున్నవి. కావున ఈ రహదారిని మరియు గవర్నమెంట్ ప్రెస్ వద్ద గల కూడలిని అభివృద్ధి చేసి తారు రోడ్డు వేయుటకు అధికారుల ఆదేశాల మేరకు, ఈ క్రింది పనికి అంచనాలు తయారు చేయబడినవి.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Improvement of Bhagat Singh Road with BT hot mix process from Sivalayam Street to Govt press road end in 28th & 31st Divisions. | 47.30 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11- 115220/2020)

15/85- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నందు గల 23వ డివిజన్ నందు గల వర్కింగ్ ఉమెన్స్ వసతి గృహమును అద్దె ప్రాతిపదికపై నగరపాలక సంస్థ వారు Women & Child Welfare Department వారికి ఇచ్చియున్నారు. ఈ బిల్డింగ్ నందు మహిళా ఉద్యోగుల వసతి గృహము మరియు అనాధ పిల్లల శరణాలయములను సదరు డిపార్ట్మెంట్ వారు నిర్వహించుచున్నారు.

సదరు వసతి గృహమును Women & Child Welfare Department యొక్క ప్రధాన కార్యదర్శి వారు సందర్శించి పాడైపోయిన ఫ్లోరింగు, పైపులైన్లు, వంటగది మరియు మరుగు దొడ్లను రిపేరు చేయవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల మేరకు మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తుల యందు గల మరుగు దొడ్ల మరమత్తులు, నీటి సరఫరా పైపులు, డోర్లు మరియు కిటికీల రిపేర్లు డ్రైనేజి పైపుల రిపేర్లు, లైట్లు, ఫ్యాన్లు వెరసి మొత్తము రిపేర్లు చేయుటకు ఈ క్రింది పని కొరకు అంచనాలు తయారు చేసి యున్నారు.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Repairs to Toilets, Doors, Windows, Floorings in Working Women's Hostel (3rd, 2nd & Ground Floors) in Governorpet in 23rd division. | 46.90 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11- 115280/2020)

16/86- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ సెక్షన్ నందు కాంట్రాక్టు పద్ధతిపై 56 మంది కాంట్రాక్టు క్లీనర్లు శానిటేషన్ వాహనాలపై అనగా బిగ్ టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లసర్లు మొదలగు వాహనములపై S.C.R నెం.101, ది.12-02-2020 ప్రకారముగా పని చేయుచున్నారు. వారి యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.30.09.2020 నాటికి ముగియుచున్నది. కావున ఈ 56 మంది కాంట్రాక్టు క్లీనర్ల యొక్క సేవలను మరొక్క 6 నెలలు అనగా ది:01.10.2020 నుండి 31.03.2021 కాలంపాటు వినియోగించుకొనుటకు అంచనాలు ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01.10.2020 నుండి 31.03.2021 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | క్లీనర్లు (56) | 56 X 6 నెలలు = 336 పని నెలలు | 12,000/- ఒక నెలకు | 40,32,000.00 |
| | | | | 40,32,000.00 |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 1,31,040.00 |
| Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | | | | 5,24,160.00 |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 2,01,600.00 |
| మొత్తము | | | | 48,88,800.00 |
| లేక మొత్తము | | | | 48,89,000.00 |

కావున పైన పేర్కొనబడిన 56 మంది కాంట్రాక్టు క్లీనర్లు మరొక్క 6 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, G.O Rt. No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/- లుగా ఉన్నందున క్లీనర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/- చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొన్న అంచనా వ్యయం రూ.48.89 లక్షలు మంజూరు చేయుటకునున్నూ మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ మరియు ఆ మేరకు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(ఆర్ .సి. వి2-102121/2020)

17/87- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-05-2020 నుండి ది.31-05-2020 వరకు మరియు ది.01-06-2020 నుండి ది.30-06-2020వ తేదీలతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

18/88- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా. కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు కృష్ణా నదిలోని నీరు వర్షాకాలంలో మరియు వరద వచ్చినప్పుడు నీటిలో టార్బిటి ఎక్కువ వుండటం జరుగుతున్నది. నీటిలోని టార్బిటి తగ్గించటానికి హెడ్ వాటర్ వర్క్స్ నందు ఆలమ్ ను వినియోగించి టార్బిటి తొలగించుట జరుగుచున్నది. ఇప్పుడు హెడ్ వాటర్ వర్క్స్ నందు కొత్తగా 5 యం.జి.డి ప్లాంట్ నిర్మాణము జరిగినది కనుక ఎక్కువగా ఆలమ్ కావలసి వున్నది. ఇప్పుడు వర్షాకాలం కావటము మరియు ప్రకాశం బ్యారేజ్ కు 22.08.2020 నుండి ఎక్కువగా వరద నీరు చేరటము జరుగుచున్నది. దీనివలన నీటిలోని టార్బిటి సుమారుగా 200 NTU నుండి 400 NTU వున్నది మరియు ఆలమ్ వినియోగము 10 MT నుండి 12 MT రోజుకి నీటిలోని టార్బిటికి తగ్గట్టుగా వినియోగించుట జరుచున్నది. ఇప్పుడు 120 MT స్టాక్ వున్నది మరియు 185 MT ఆలమ్ టెండర్స్ స్టేజిలో వున్నది. ఇది కాకుండా 368 MT ఆలమ్ ఎక్కువగా ఈ వర్షాకాలంలో మరియు వరద కారణముగా అత్యవసరముగా ఆలమ్ కావలసి వున్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఆలమ్ అవసరమైయున్న 368 మెట్రిక్ టన్నుల ఆలమ్ నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.39,99,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2020-21 జనరల్ బడ్జెట్ O/M వాటర్ సప్లై నందు చేపట్టుటకు స్థాయి సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ6-114632/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**10-09-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.10-09-2020 గురువారం సాయంత్రం గం.05-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

ది.10-09-2020 గురువారం సాయంత్రం గం.05-00 లకు జరిగిన
స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/71 | ఆమోదించడమైనది. |
| 2/72 | ఆమోదించడమైనది. |
| 3/73 | ఆమోదించడమైనది. |
| 4/74 | ఆమోదించడమైనది. |
| 5/75 | ఆమోదించడమైనది. |
| 6/76 | ఆమోదించడమైనది. |
| 7/77 | ఆమోదించడమైనది. |
| 8/78 | ఆమోదించడమైనది. |
| 9/79 | ఆమోదించడమైనది. |
| 10/80 | ఆమోదించడమైనది. |
| 11/81 | ఆమోదించడమైనది. |
| 12/82 | ఆమోదించడమైనది. |
| 13/83 | ఆమోదించడమైనది. |
| 14/84 | ఆమోదించడమైనది. |
| 15/85 | ఆమోదించడమైనది. |
| 16/86 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 17/87 | రికార్డు చేయడమైనది. |
| 18/88 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండాలోని 17/87 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-5-2020 నుండి 31-5-2020 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 1-5-2020 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-5-2020 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 3,02,20,915 | 13,33,21,637 | 16,35,42,552 | 12,67,07,129 | 3,68,35,423 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 6,03,63,700 | 0 | 6,03,63,700 | 44,79,117 | 5,58,84,583 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 11,39,07,142 | 3,54,12,026 | 14,93,19,168 | 10,26,21,591 | 4,66,97,577 |
| 3 | అమృత్ పధకము | 10,25,96,921 | | 10,25,96,921 | | 10,25,96,921 |
| 4 | జి.ఓ.ఏ.పి ( Under Assistance to Vijayawada) | 2,45,43,152 | | 2,45,43,152 | 88,71,216 | 1,56,71,936 |
| 5 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 265,76,11,597 | | 265,76,11,597 | 13,32,42,499 | 252,43,69,098 |
| 5 a | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (Performance Grant - ట్రెజరీ ) | 14,50,59,879 | | 14,50,59,879 | 1,13,88,983 | 13,36,70,896 |
| 6 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 14,044 | | 14,044 | | 14,044 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 13,42,407 | 12,40,000 | 25,82,407 | 11,60,284 | 14,22,123 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 3,79,88,810 | 17,50,00,000 | 21,29,88,810 | 6,21,00,000 | 15,08,88,810 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants) | 2,50,925 | | 2,50,925 | | 2,50,925 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 3,22,83,838 | | 3,22,83,838 | | 3,22,83,838 |
| 6 | రే (RAY) | 1,03,76,238 | | 1,03,76,238 | | 1,03,76,238 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 64,72,000 | | 64,72,000 | | 64,72,000 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 14,556 | | 14,556 | | 14,556 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 2,23,14,181 | | 2,23,14,181 | | 2,23,14,181 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-5-2020 నుండి 31-5-2020 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1-5-2020 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-5-2020 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 10 | లబ్ధిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,05,576 | | 45,05,576 | | 45,05,576 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 28,01,000 | | 28,01,000 | | 28,01,000 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,05,100 | | 2,05,100 | | 2,05,100 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 2,61,000 | | 2,61,000 | | 2,61,000 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 1,97,88,000 | | 1,97,88,000 | | 1,97,88,000 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | | 1,99,868 | | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 1,06,34,186 | | 1,06,34,186 | 9,14,109 | 97,20,077 |
| 19 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 43,973 | | 43,973 | | 43,973 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 30,50,452 | | 30,50,452 | 20,04,260 | 10,46,192 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 8,42,718 | | 8,42,718 | | 8,42,718 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 2,80,000 | | 2,80,000 | | 2,80,000 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 19,38,005 | | 19,38,005 | | 19,38,005 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 2,31,17,421 | | 2,31,17,421 | | 2,31,17,421 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | | 1,72,670 | | 1,72,670 |

| 1-5-2020 నుండి 31-5-2020 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 9,06,77,046 |
| 2 | ఇతర పన్నులు | 2,92,14,214 |
| 3 | వృత్తి పన్ను | 87,66,377 |
| 4 | కోవిడ్ -19 నిమిత్తం వచ్చిన మొత్తం | 46,64,000 |
| | మొత్తం | 13,33,21,637 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 1,81,35,855 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 1,15,78,024 |
| 3 | కాంట్రాక్టు వేతనములు | 9,71,053 |
| 4 | జీత భత్యములు | 37,85,522 |
| 5 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 30,05,215 |
| 6 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 29,095 |
| 7 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,54,024 |
| 8 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,39,590 |
| 9 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 25,16,199 |
| 10 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 3,795 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 86,235 |
| 12 | రెవెన్యూ సెక్షన్ "సీ" బిల్లులు | 30,000 |
| 13 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 2,43,153 |
| 14 | టెలిఫోన్ / ఇంటర్నెట్ బిల్లులు | 1,87,124 |
| 15 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 9,67,868 |
| 16 | క్వాలిటీ కంట్రోల్ ఛార్జీలు | 1,80,184 |
| 17 | లుబ్రికెంట్ ఆయిల్ కొనుగోలు | 12,19,309 |
| 18 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 39,04,432 |
| 19 | పి ఆటోలకు చెల్లింపు నిమిత్తం | 6,50,328 |
| 20 | రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ/ కమ్యుటేషన్ చెల్లింపు నిమిత్తం | 14,15,444 |
| 21 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం అక్కౌంట్ కు బదిలీ | 12,10,000 |
| 22 | వార్డు సెక్రటేరియట్స్ రూముల అద్దెలు | 23,05,100 |
| 23 | ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లుల చెల్లింపు | 3,00,000 |
| 24 | 3 స్టార్ విద్యార్థులకు క్లాసులు నిర్వహించినందులకు ఉపాధ్యాయులకు గౌరవ వేతన చెల్లింపు | 4,00,000 |
| 25 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 65,86,047 |
| 26 | డ్వాక్రా మరియు సి.యం.ఇ.వై వర్కర్ల వేతనములు చెల్లింపులు | 12,90,758 |
| 27 | వాహనముల అద్దె చెల్లింపులు | 1,53,254 |
| 28 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 14,48,419 |
| 29 | పెట్రోల్ కొనుగోలు | 7,00,304 |
| 30 | హడ్కో లోన్ వాయిదా చెల్లింపులు | 4,16,58,164 |
| 31 | కోవిడ్ -19 నిమిత్తం ఖర్చు | 2,02,52,634 |
| | మొత్తము | **12,67,07,129** |

17/87

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-6-2020 నుండి 30-6-2020 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1-6-2020 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-6-2020 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 3,68,35,423 | 25,62,03,350 | 29,30,38,773 | 19,42,33,676 | 9,88,05,097 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,58,84,583 | 85,97,909 | 6,44,82,492 | 74,39,040 | 5,70,43,452 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 4,66,97,577 | 7,04,87,181 | 11,71,84,758 | 4,59,96,106 | 7,11,88,652 |
| 3 | అమృత్ పధకము | 10,25,96,921 | | 10,25,96,921 | | 10,25,96,921 |
| 4 | జి.ఓ.ఏ.పి ( Under Assistance to Vijayawada) | 1,56,71,936 | | 1,56,71,936 | 1,56,71,936 | 0 |
| 5 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 252,43,69,098 | | 252,43,69,098 | 1,26,86,639 | 251,16,82,459 |
| 5 a | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (Performance Grant - ట్రెజరీ ) | 13,36,70,896 | | 13,36,70,896 | | 13,36,70,896 |
| 6 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 14,044 | | 14,044 | | 14,044 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 14,22,123 | 24,40,000 | 38,62,123 | 11,13,344 | 27,48,779 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 15,08,88,810 | | 15,08,88,810 | 36,94,970 | 14,71,93,840 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants) | 2,50,925 | | 2,50,925 | | 2,50,925 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 3,22,83,838 | | 3,22,83,838 | | 3,22,83,838 |
| 6 | రే (RAY) | 1,03,76,238 | | 1,03,76,238 | | 1,03,76,238 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 64,72,000 | | 64,72,000 | | 64,72,000 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 14,556 | | 14,556 | | 14,556 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 2,23,14,181 | | 2,23,14,181 | 34,62,284 | 1,88,51,897 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-6-2020 నుండి 30-6-2020 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1-6-2020 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-6-2020 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 10 | లబ్దిదారుల వాటా (జె .ఎస్. ఎస్. యు. ఆర్ .యం) | 45,05,576 | 24,66,000 | 69,71,576 | 49,00,000 | 20,71,576 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 28,01,000 | | 28,01,000 | | 28,01,000 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,05,100 | | 2,05,100 | | 2,05,100 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 2,61,000 | | 2,61,000 | | 2,61,000 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 1,97,88,000 | | 1,97,88,000 | | 1,97,88,000 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | | 1,99,868 | | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 97,20,077 | | 97,20,077 | 14,66,013 | 82,54,064 |
| 19 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 43,973 | | 43,973 | | 43,973 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 10,46,192 | | 10,46,192 | | 10,46,192 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 22 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 8,42,718 | | 8,42,718 | | 8,42,718 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 2,80,000 | | 2,80,000 | | 2,80,000 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 19,38,005 | | 19,38,005 | | 19,38,005 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 2,31,17,421 | | 2,31,17,421 | | 2,31,17,421 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | | 1,72,670 | | 1,72,670 |

| 1-6-2020 నుండి 30-6-2020 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 20,77,51,188 |
| 2 | ఇతర పన్నులు | 2,93,74,118 |
| 3 | వృత్తి పన్ను | 1,16,69,044 |
| 4 | కోవిడ్ -19 నిమిత్తం వచ్చిన మొత్తం | 74,09,000 |
| | మొత్తం | **25,62,03,350** |
| | | |
| | ఖర్చులు | |

| | | |
|---|---|---|
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 5,38,98,085 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 1,00,51,683 |
| 3 | కాంట్రాక్టు వేతనములు | 13,17,082 |
| 4 | జీత భత్యములు | 59,38,228 |
| 5 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 13,57,119 |
| 6 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,94,235 |
| 7 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 28,840 |
| 8 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,55,345 |
| 9 | స్పోర్ట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,74,637 |
| 10 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,28,680 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 4,98,881 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 8,27,450 |
| 13 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 3,00,917 |
| 14 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 10,000 |
| 15 | ఫైర్ సెక్షన్ "సీ" బిల్లులు | 22,800 |
| 16 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 1,24,29,937 |
| 17 | డ్వాక్రా మరియు సి.యం.ఇ.పై వర్కర్ల వేతనములు చెల్లింపులు | 15,39,571 |
| 18 | వెహికల్ స్పేర్ పార్ట్స్ & మరమ్మత్తులు | 10,12,234 |
| 19 | జి ఎస్ టి | 5,85,71,979 |
| 20 | టెలిఫోన్ / ఇంటర్నెట్ బిల్లులు | 9,74,145 |
| 21 | యం యల్ ఆయిల్ | 16,52,000 |
| 22 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి చెల్లింపులు | 13,50,000 |
| 23 | లీగల్ ఛార్జీలు | 1,18,300 |
| 24 | వాహనముల అద్దె చెల్లింపులు | 4,88,570 |
| 25 | ఎరండ్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ | 5,28,415 |
| 26 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం అక్కౌంట్ కు బదిలీ | 12,40,000 |

| 1-6-2020 నుండి 30-6-2020 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.సెం. | జమలు | మొత్తం (రూ ) |
| 27 | రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ/ కమ్యుటేషన్ చెల్లింపు నిమిత్తం | 10,71,024 |
| 28 | బందర్ రోడ్డు వెడల్పులో కట్టడ నిర్మాణములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లింపు | 5,21,889 |
| 29 | పెట్రోల్ కొనుగోలు | 7,86,482 |
| 30 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 10,000 |
| 31 | లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ కొనుగోలు | 5,28,800 |
| 32 | టైర్లు, ట్యూబులు | 9,03,690 |
| 33 | డోజర్ ఛార్జీలు | 5,00,000 |
| 34 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 12,49,887 |
| 35 | విద్యా వాలెంటీర్ల గౌరవ వేతనము | 8,68,615 |
| 36 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 27,08,274 |
| 37 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,42,87,167 |
| 38 | కోవిడ్ -19 నిమిత్తం ఖర్చు | 1,44,88,715 |
| | మొత్తము | **19,42,33,676** |

సం/- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

10/9/2020

10/9/2020